క్లుప్తంగా

సీఎం సహాయనిధి చెక్కు అందజేత



పామర్రు: బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఎంతో ఆసరాగా ఉంటోందని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అన్నారు. మంగళవారంస్థానికపార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పామర్రు గ్రామానికి చెందిన వింతావాణి గతంలో అనారోగ్యానికి గురై దరఖాస్తు చేయగాముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.1.50 లక్షల విలువైన చెక్కును అందజేశారు. ఉప సర్పంచ్ దేవిరెడ్డి బాల వెంకటేశ్వరరెడ్డి, నాయకులు కూసం పెదవెంకటరెడ్డి, బొమ్మారెడ్డి అప్పిరెడ్డి పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అట్లతద్దె



తోట్లవల్లూరు: మండలంలో అట్లతద్దె వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలు, కొత్తగా పెళ్లైన యువతులు ఉదయాన్నే పవిత్ర స్నానాలను ఆచరించి నూతన వస్త్రాలను ధరించి ఉపవాసాలు పాటించారు. గౌరీదేవికి ప్రీతికరమైన పిండివంటలు, పూలు, పండ్లు,అట్లతో శాస్త్రోక్తంగా మహిళలు పూజలు జరిపారు. వాయనాలు ఇచ్చిపుచ్చుకున్నారు.

కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు

తోట్లవల్లూరు: జూదం, కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని పమిడిముక్కల సీఐ ఎం.కిషోర్‌బాబు హెచ్చరించారు. చాగంటిపాడు,కళ్లంవారిపాలెం, దేవరపల్లి, తోట్లవల్లూరు, వల్లూరుపాలెం గ్రామాల్లో మంగళవారం ఆయన పర్యటించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వ్యక్తులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. వీటిపై సమాచారం ఉంటే 9440627046లో తెలియజేయాలన్నారు.

భోజన పథకం తనిఖీ

కలిదిండి: స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో జగనన్న గోరుముద్ద అమలు తీరును ఎంఈఓ పి.ప్రభాకర్‌రావు, ఎంపీపీ చందనా ఉమామహేశ్వరరావు మంగళవారం ఆకస్మిక తనిఖీ చేయగా వంట ఏజెన్సీ చేతివాటం బయటపడింది. ఎంఈఓ ప్రభాకర్‌రావు మాట్లాడుతూ చింతపండు పులిహోర వడ్డించగా 150 మంది విద్యార్థులకు మాత్రమే సరిపోయిందన్నారు. 519 మంది విద్యార్థులకు 75 కేజీల బియ్యం, 450 గుడ్లు ఇచ్చినట్లు స్కూల్ హెచ్ఎం బి.స్వర్ణకుమారి తెలిపారు. వంట ఏజెన్సీ 30 కేజీల బియ్యం మాత్రమే వండినట్లు చెప్పగా పరిశీలిస్తే సుమారు 20 కేజీలు మాత్రమే వండినట్లు గుర్తించారు. ఉడకబెట్టిన గుడ్లను లెక్కించగా వంట ఏజెన్సీ దాదాపు 100 గుడ్లు మాయం చేసినట్లు తేలిందన్నారు. వండని బియ్యం, గుడ్లను వేరే వ్యక్తి ద్వారా బయటకు పంపినట్లు నిర్వాహకులు ఒప్పుకున్నారన్నారు. హెచ్ఎం, ఉపాధ్యాయుల మానిటరింగ్ లోపంగా ఎంఈఓ తెలిపారు. తనిఖీలో సర్పంచ్ మారుతి ప్రసన్న, ఎంపీటీసీ నీలి సుమన్ పాల్గొన్నారు.

సాక్షి స్పెల్‌బీ పరీక్షలకు విశేష స్పందన

- గుడివాడలో పరీక్షల నిర్వహణ
- మూడు దశల్లో పరీక్షలు
- ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు



స్పెల్‌బీ పరీక్షలో పాల్గొన్న విద్యార్థులు

గుడివాడ టౌన్ : సాక్షి దినపత్రిక ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన స్పెల్‌బీ పరీక్షలకు విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించింది. స్థానిక విద్యాలయ ఇంగ్లిష్ మీడియం స్కూల్, కేకేఆర్ గౌతమ్స్ స్కూల్స్‌లో ఈ పరీక్షలు జరిగాయి. 1, 2 తరగతులకు మొదటి దశ, 3, 4 తరగతులకు రెండో దశ, 5, 6, 7 తరగతులకు మూడో దశ, 8, 9, 10 తరగతులకు నాలుగు దశల్లో ఈ పరీక్షలు నిర్వహించారు.

జిల్లా వ్యాప్తంగా 1650 మంది..

విద్యాలయ పాఠశాలకు సంబంధించి 260 మంది, గౌతమ్ పాఠశాల గుడివాడ శాఖ నుంచి 306 మంది, జిల్లా వ్యాప్తంగా 1650 మంది ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఈ పరీక్షల్లో పాల్గొనడం వలన ఇంగ్లిష్‌పై పట్టు సాధించడం, ఒకాబులరీ పెంపొందించుకోవడం, ధైర్యంగా ఇంగ్లిష్‌పై పట్టు సాధించామనే నమ్మకం పెరుగుతుందని విద్యార్థులు అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాలయ డైరెక్టర్ బొప్పన విజయభాస్కర్, గౌతమ్ స్కూల్ ఉపాధ్యాయుడు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఇంగ్లిష్‌పై ఆసక్తి పెరుగుతుంది..



ఈ పోటీ పరీక్షల్లో పాల్గొనేందుకు ముందుగా ఇచ్చిన మెటీరియల్ చదవడం వలన ఇంగ్లీష్‌పై ఆసక్తి పెరుగుతుంది. ఇంకా ఎక్కువ పదాలు నేర్చుకోవాలనే ఆసక్తి కలిగింది. ఇది నాకు ఎంతగానో ఉపయోగపడుతుంది.

–కె.కృష్ణ మణికుమార్, విద్యాలయ విద్యార్థి

సాక్షి యాజమాన్యానిది మంచి ఆలోచన..



సాక్షి యాజమాన్యం తీసుకున్న ఈ నిర్ణయం విద్యారంగానికే ఒక మార్గదర్శకం. గతంలో ఎవరూ చేపట్టని గొప్ప కార్యాన్ని సాక్షి యాజమాన్యం చేపట్టి అమలు చేస్తుంది. ఇప్పటికి 12 సార్లు తమ విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొని నాల్గవ కేటగిరి వరకు విజయాలు సాధిస్తూ వెళ్లారు. విద్యార్థులకు ఇది ఎంతగానో ఉపయోగం.

–పి.లక్ష్మీప్రసాద్, గౌతమ్ పాఠశాల ప్రిన్సిపాల్

తల్లిదండ్రులూ ప్రోత్సహిస్తున్నారు..



స్పెల్‌బీ పరీక్షల వలన మాకు మంచి భవిష్యత్ ఉంటుందని మా తల్లిదండ్రులు కూడా అన్నారు. వారు సైతం ఈ పరీక్షలను ప్రోత్సహిస్తున్నారు. దీని వలన ఇంగ్లిష్ భాష నేర్చుకోవడంతో ఉత్సాహం కలుగుతోంది.

–ఓ కీర్తన, గౌతమ్ పాఠశాల విద్యార్థిని

కొల్లేరు అభివృద్ధికి సీఎం జగన్ కృషి

శాసన మండలి ఛైర్మన్ మోషేన్‌రాజు



సర్పంచ్‌ను అభినందిస్తున్న మండలి ఛైర్మన్ మోషేన్‌రాజు, పక్కన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

కైకలూరు: కొల్లేరు ప్రాంత అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న కృషి అభినందనీయమని ఏపీ శాసన మండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు కొనియాడారు. మంగళవారం కైకలూరు మండలం గుమ్మళ్లపాడులో జరిగిన నూతన సర్పంచ్ కొయ్యే గంగయ్య అభినందన సభకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్), ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణతో కలసి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు ఘనంగా స్వాగతించారు. బీఆర్ అంబేడ్కర్, దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో మోషేన్‌రాజు మాట్లాడుతూ కొల్లేరులో మిగులు భూముల విషయంలో స్థానిక ఎమ్మెల్యే డీఎన్నార్, ఎమ్మెల్సీ జయమంగళ తరచూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో చర్చిస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో కొల్లేరు ప్రాంతం నుంచి వైఎస్సార్ సీపీకి అఖండ మెజారిటీతో తిరిగి పట్టం కట్టాలన్నారు. ఎంపీపీ అడవి కృష్ణ, జెడ్పీటీసీ కురెళ్ళ బేబీ, ఎంపీటీసీ బంటుమిల్లి సాదు కొండయ్య, వైఎస్సార్ సీపీ రాష్ట్ర బీసీ నాయకులు ముంగర నరసింహారావు, పార్టీ మండలాధ్యక్షుడు భట్రాజు శివాజీ, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు చెరుకువాడ బలరామరాజు, మాజీ సర్పంచ్ సైదు వెంకటేశ్వరరావు, ఉప సర్పంచ్ సైదు కృష్ణ, పెంచికలమర్రు, చిన తాడినాడ సర్పంచులు జయమంగళ కాసులు, గండికోట ఏసుబాబు, పలువురు నాయకులు, తహసీల్దారు బి.మురళీకృష్ణ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

జనం మెచ్చిన నాయకుడు వైఎస్ జగన్

- ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్
- వేములమడలో గడప గడపకు మన ప్రభుత్వం



వృద్ధురాలికి బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్

వేములమడ(మొవ్వ): ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ.. అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తూ..జనం మెచ్చిన నాయకుడుగా రాష్ట్ర చరిత్రలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలిచిపోయారని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ పేర్కొన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని వేములమడ గ్రామంలో ఎమ్మెల్యే కైలే పర్యటించారు. గడప గడపకు వెళ్లి జగనన్న ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను, అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకుంటూ.. ఆయా కుటుంబాలకు ప్రభుత్వం నుంచి ఏ మేరకు లబ్ధి చేకూరుతుందో వివరించారు. వలంటీర్లు, అధికారులు పార్టీ శ్రేణులతో ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికై అధికారులకు సూచనలిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నవరత్న పథకాలను అమలు చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పరిపాలన సంక్షేమానికి చిరునామాగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రాజులపాటి పార్వతి, ఎంపీపీ కొండేటి ఇందిర, సర్పంచ్ వేములమడ సీతారామయ్య, ఎంపీటీసీ, మండల సచివాలయాల మండల కన్వీనర్ సమ్మెట ఆంజనేయులు, మండల పార్టీ అధ్యక్షుడు రాజులపాటి రాఘవరావు, తహసీల్దార్ సీహెచ్ వీరాంజనేయులు, ఎంపీడీవో జి.సుధాప్రవీణ్, పీఏసీఎస్ ఛైర్మన్ సీహెచ్ బ్రహ్మయ్య, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు మురారి శ్రీనివాసరావు (బాబు), పీఏసీఎస్ అధ్యక్షుడు సీహెచ్ బ్రహ్మయ్య, మాజీ సర్పంచ్ మురారి శ్రీనివాసరావు, నాయకులు చప్పిడి రాధాకృష్ణ, జీ కిరణ్, ఈడే శ్రీను, వి.శంకర్, మరీదు వాసు, పంచాయతీ పాలక మండలి సభ్యులు, పలు శాఖల అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ముగిసిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు



మందుల కిట్లు అందజేస్తున్న మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ

గుడివాడ టౌన్: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు మంగళవారం ముగిశాయి. సెప్టెంబర్ 30వ తేదీన ప్రారంభమైన ఈ వైద్య పరీక్షలు మంగళవారం ముగిశాయి. పట్టణంలోని 36 వార్డులకు సంబంధించి 34 సచివాలయాల పరిధిలో ఈ వైద్య పరీక్షలు నిర్వహించినట్లు మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ తెలిపారు. మంగళవారం స్థానిక 2వ వార్డు మీసేవా కేంద్రం వద్ద, 11వ వార్డుకు సంబంధించి కవులూరి కల్యాణ మండపం వద్ద ఈ శిబిరాలు నిర్వహించారు. ఇప్పటి వరకు జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పురుషులు 7,336, మహిళలు 6,196, మొత్తం 13,532 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచిత మందుల కిట్లు పంపిణీ చేసినట్లు మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి ఎంవీ నారాయణ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ బాజీ, వెంపటి సైమన్ తదితరులు పాల్గొన్నారు.

కార్డు దారులకు ఫోర్టిఫైడ్ రైస్ పంపిణీ

పమిడిముక్కల: రైస్ కార్డుదారులకు ప్రభుత్వం పోషకాలు కలిగిన ఫోర్టిఫైడ్ రైస్ పంపిణీ చేస్తుందని, దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని తహసీల్దార్ డెక్కా రాజ్యలక్ష్మి తెలిపారు. స్థానిక కార్యాలయంలో మంగళవారం తహసీల్దార్ రాజ్యలక్ష్మి అధ్యక్షతన మండల స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. రేషన్ పంపిణీపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా రాజ్యలక్ష్మి మాట్లాడుతూ మండలంలో 15,442 కార్డులున్నాయని, 41 రేషన్ షాపులు, 11 మంది ఎండీయూ ఆపరేటర్లు ఉన్నారని తెలిపారు. సరుకులు డీలర్ల వద్దకు చేరుతుందని, అక్కడి నుంచి ఆపరేటర్లు తీసుకొంటారని చెప్పారు. ఎండీయూ ఆపరేటర్లు సరుకులు సక్రమంగా పంపిణీ చేయాలని, ప్రజల నుంచి ఫిర్యాదులొస్తే చర్యలు తీసుకొంటానన్నారు. డీలర్లు, ఎండీయూ ఆపరేటర్ల పనితీరును పరిశీలించేందుకు మండల, గ్రామ స్థాయిలో విజిలెన్స్ కమిటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి నెలా జరిగే సమావేశంలో ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై చర్చిస్తామన్నారు. పీడీఎస్ డీటీ భవాని మాట్లాడుతూ రైస్ ఉచితమని, కందిపప్పు కేజీ రూ.67కు, పంచదార అరకేజీ రూ.17కు, గోధుమపిండి కేజీ రూ.16కు విక్రయించాలన్నారు. సమావేశంలో ఎంపీడీఓ విఠల్‌పాల్, ఎంఈఓ శ్రీనివాస్, విజిలెన్స్ కమిటీ సభ్యులు యలమంచిలి గణేష్, పాతూరి చంద్రపాల్, మారపాక మహేష్, కొడమంచిలి మహేష్, కుమేల్, రామ్‌కల్యాణ్, రేషన్ డీలర్లు, ఎండీయూ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

గుడివాడ టౌన్: కరాటే పోటీల్లో తమ విద్యార్థులు ప్రతిభను ప్రదర్శించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు కేకేఆర్ గౌతమ్స్ ప్రిన్సిపాల్ పి.లక్ష్మీప్రసాద్ తెలిపారు. ఈనెల 27వ తేదీ విజయవాడలో జరిగిన ఎస్‌జీఎఫ్ స్కూల్ గేమ్స్ జిల్లా కరాటే పోటీల్లో 14 ఏళ్ల లోపు బాలుర విభాగం నుంచి బి.జస్వంత్ ప్రథమ స్థానం సాధించాడని ఈనెల 9, 10 తేదీల్లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో జస్వంత్ పాల్గొంటారన్నారు. నేషనల్ ఇన్విటేషనల్ కరాటే చాంపియన్‌షిప్ 2023 పోటీల్లో మరో విద్యార్థి కె.వేదశ్రీ నాగేంద్రకుమార్ ప్రథమ స్థానం, జి. నిదర్శిని ద్వితీయ స్థానం సాధించారన్నారు.

మండప నిర్మాణ పనుల పరిశీలన

కైకలూరు: సమీప జిల్లాల్లో ఎక్కడా లేని విధంగా కొల్లేటికోట పెద్దింట్లమ్మ దేవస్థానం వద్ద అతి పెద్ద అనివేటి మండపాన్ని నిర్మిస్తున్నట్లు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) చెప్పారు. మంగళవారం అమ్మవారిని దర్శించుకున్న ఆయన అనివేటి మండప నిర్మాణ పనులను పరిశీలించారు. దాదాపు 80 శాతం పనులు పూర్తయ్యాయని, దేవతామూర్తుల శిల్పాల పనులు జరుగుతున్నాయన్నారు. ఈవో కేవీ గోపాలరావు, ఎంపీపీ అడవి కృష్ణ, ముంగర నరసింహారావు, భట్రాజు శివాజీ, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు చెరుకువాడ బలరామరాజు,పెంచికలమర్రు సర్పంచ్ జయమంగళ కాసులు, పందిరిపల్లి గూడెం ఉప సర్పంచ్ మేడిశెట్టి మహేష్, మద్దాల సుబ్బలక్ష్మి, ఊడిమూడి సుబ్బారావు, సాయి చందు, బెల్లం నరసింహామూర్తి, బలే మహారాజ్, ఆలయ ధర్మకర్త మండలి సభ్యులు పాల్గొన్నారు.

బహిరంగ సభాస్థలం పరిశీలన



పామర్రు బహిరంగ సభాస్థలాన్ని పరిశీలిస్తున్న పార్టీ నాయకులు

పామర్రు: ఈనెల 9న పామర్రులో నిర్వహించతలపెట్టిన సామాజిక ప్రజాసాధికార యాత్ర బహిరంగ సభ ప్రదేశాన్ని మంగళవారం నాయకులు పరిశీలించారు. ప్రభుత్వ పథకాలను ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాల నాయకుల ఆధ్వర్యంలో ప్రజలకు వివరించేందుకు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా సామాజిక సాధికార బస్సు యాత్ర నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా స్థానిక గుడివాడ రోడ్డులోని సచివాలయం-1 దగ్గర బహిరంగసభ ఏర్పాటు చేసేందుకు స్థలం అనుకూలంగా ఉందని గుర్తించారు. ఈ ప్రాంతంలో బహిరంగ సభ ఏర్పాటు చేస్తే వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని భావించారు. నాలుగు రోడ్లలో ఉన్న ప్రజలకు సభను చూసేందుకు అవకాశం ఉంటుందని, ట్రాఫిక్‌కు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా తగు విధమైన చర్యలు తీసుకుంటామని నాయకులు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే సోదరుడు కైలే జగదీష్, గ్రామ ఉప సర్పంచ్ దేవిరెడ్డి బాల వెంకటేశ్వరరెడ్డి, ఎంపీటీసీ టీ శ్రీనివాసరావు, పార్టీనాయకులు కాకర్ల వెంకటేశ్వరరావు, కూసం పెద వెంకటరెడ్డి, మోరా వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

184 పశువులకు వైద్య పరీక్షలు



పశు పోషకులకు మిక్చర్ అందజేస్తున్న ఏఎంసీ ఛైర్‌పర్సన్ నాగమణివిక్టర్

గుడివాడరూరల్: పశు పోషకుల అభివృద్ధికి ప్రభుత్వంతో పాటు దాతలు అందిస్తున్న సేవలు అభినందనీయమని గుడివాడ మార్కెట్‌యార్డ్ ఛైర్‌పర్సన్ మట్టా నాగమణివిక్టర్ పేర్కొన్నారు. మండల పరిధిలోని రామనపూడి గ్రామంలో గుడివాడ లయన్స్‌క్లబ్ ప్రగతి ఆధ్వర్యంలో ఉచితంగా ఏర్పాటు చేసిన పశు వైద్య శిబిరాన్ని మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు మట్టాజాన్‌విక్టర్,సర్పంచ్ మీగడ మురళీ ధర్‌లతో కలసి ఏఎంసీ ఛైర్‌పర్సన్ మంగళవారం ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో 184 పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్యులు డాక్టర్ వేణు వైద్య సేవలు నిర్వహించి మందులను, మిక్చర్‌ను ఉచితంగా అందజేశారు. లయన్స్‌క్లబ్‌ప్రగతిఉపాధ్యక్షుడు నల్లూరి శేషగిరిరావు, సెక్రటరీ అన్నే నవీన్, లయన్స్ ప్రగతి జిల్లా నేతలు ఉపద్రష్ట రాంబాబు, రామదేని వేణుబాబు, కొండ కృష్ణంరాజు, గోపాలమిత్ర రవి కుమార్, పశుపోషకులు పాల్గొన్నారు.

అభిషేకాలు

ముదినేపల్లి రూరల్: ప్రసిద్ధి చెందిన సింగరాయపాలెం–చేవూరుపాలెం సెంటర్లోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో స్వామివారికి మంగళవారం అభిషేకాలు నిర్వహించారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి అనేక మంది భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారి పుట్టలో పాలు పోసి అభిషేకాలు చేశారు. ప్రధాన అర్చకుడు తోలేటి వీరభద్ర శర్మ ఆధ్వర్యంలో 140 మంది అభిషేకాలు చేయించుకున్నట్లు ఆలయ వర్గాలు తెలిపాయి.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

మొవ్వ: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గుడివాడలోని శ్రీ పొట్టి శ్రీరాములు మున్సిపల్ హైస్కూల్‌లో జరిగిన జిల్లా స్థాయి కబడ్డీ అండర్–17 విభాగంలో తమ విద్యార్థి సత్తాచాటి రాష్ట్ర జట్టుకి ఎంపికైనట్లు శ్రీ మండవ కనకయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం సాంబశివరావు తెలిపారు. పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థి బండ్రపల్లి లోకేష్ త్వరలో చిత్తూరు జిల్లాలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు వెల్లడించారు. కాగా విద్యార్థిని హెచ్ఎం, పీడీ అప్పికట్ల రామారావు, ఉపాధ్యాయులు అభినందించారు.

తోట్లవల్లూరు: రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు పెనమకూరు జెడ్పీ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.శ్రీనివాసరావు తెలిపారు. జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గుడివాడలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో అండర్–17, అండర్–14 విభాగంలో బాల, బాలికల కబడ్డీ జిల్లా జట్ల ఎంపికలో జే బాలయోగి (పదో తరగతి), టి.శోబాబు (8వ తరగతి) జిల్లా జట్టుకు ఎంపికయ్యారని తెలిపారు. విద్యార్థులను హెచ్ఎం శ్రీనివాసరావు, పీడీ బాలస్వామి, ఉపాధ్యాయులు అభినందించారు.

కలిదిండి: రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు కలిదిండి హైస్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారు. గుడివాడ ఎస్‌పీఎస్ మున్సిపల్ స్కూల్ ఆవరణలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యాన జిల్లా స్థాయి అండర్–17 విభాగంలో విద్యార్థులకు మంగళవారం పోటీలు నిర్వహించారు. అండర్–17 బాలికల విభాగంలో కట్టా ఝాన్సీరాణి, అండర్–14 బాలుర విభాగంలో బి.మహేష్ పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

ఘనంగా జాతీయ ఐక్యతా దినోత్సవం



పామర్రు నాలుగురోడ్ల కూడలి వద్ద మానవ హారంగా ఏర్పడిన విద్యార్థులు

పామర్రు: సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పామర్రులోమంగళవారం ఘనంగా జాతీయ ఐక్యతా దినోత్సవంగా నిర్వహించారు. గ్రామంలోని జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు, యువత, పోలీస్ శాఖ వారు జాతీ య ఐక్యత దినోత్సవంనిర్వహించారు. విద్యార్థులు బ్యానర్‌తో ర్యాలీ చేశారు. నాలుగురోడ్ల కూడలి వద్ద విద్యార్థులు మానవ హారంగా ఏర్పడ్డారు. పామర్రు సీఐ వీ సుభాకర్, ఎస్ఐ వీ ప్రవీణ్‌కుమార్ రెడ్డి, పోలీసు సిబ్బంది, హైస్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మండవల్లి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో రాష్ట్రీయ ఏక్తా దివస్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఎంపీడీఓ సీకే వెంకటరమణ, అధికారులు ప్రతిజ్ఞ చేశారు. ఏఓ జె.శ్రీనివాస్, ఈఓపీఆర్డీ బి.ఆనందబాబు, కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గుడివాడ టౌన్: విద్యార్థులు ఐక్యతా ర్యాలీ నిర్వహించారు. స్థానిక వీకేఆర్, వీఎన్‌బీ అండ్ ఏజీకే ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు నిర్వహించిన ర్యాలీని కళాశాలప్రిన్సిపాల్ ఎస్‌హెచ్‌వీ ప్రసాదరావుప్రారంభించారు. కళాశాల సెక్రటరీ వేములపల్లి కోదండరామయ్య పాల్గొన్నారు. విద్యాలయ పాఠశాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. డైరెక్టర్ బొప్పన వెంకట విజయ భాస్కర్ తెలిపారు.

ముదినేపల్లి రూరల్: వల్లభాయి పటేల్ జయంతిని సంఘర్షణపురం ఉర్దూ పాఠశాల విద్యార్థులు, హెచ్ఎం సనావుల్లా బేగ్ ఆధ్వర్యాన,పెయ్యేరు, నరసన్నపాలెం ప్రాథమిక పాఠశాలల్లో బేతాళ రాజేంద్రప్రసాద్, రెడ్డి శ్రీహరి ఆధ్వర్యంలో ఐక్యత ర్యాలీలు జరిగాయి.